సాయుధ బలగాల అధికారులకు సన్మానం

కేంద్ర సాయుధ బలగాల అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి

వనపర్తి టౌన్, మే 15 : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ నిర్వహించిన సాయుధ బలగాల అధికారులను బుధవారం ఎస్పీ రక్షితామూర్తి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన సాయుధ బలగాలు విధులు నిర్వహించి తిరిగి వెళ్తున్న సందర్భంగా బుధవారం సమావేశం నిర్వహించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీసులతోపాటు కేంద్ర సాయుధ బలగాలు సమన్వయంతో పని చేయడంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని ఐటీ బీపీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో రాజ్‌కుమార్, చంద్రకాంటబిశ్వక్, పీ.వీ స్వామిలను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఏఆర్ ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఎస్సై అప్పలనాయుడు ఉన్నారు.

ఆర్డీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● జిల్లా గౌరవాధ్యక్షుడు వాకిటి శ్రీధర్

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, మే 15 : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆయన సమక్షంలో గత నెల టీఎస్ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన 10మంది సభ్యులు బుధవారం సభ్యత్వం తీసుకున్నారు. వారిని ఆయన శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ నిర్విరామంగా ఆర్టీసీ సంస్థలో పనిచేసి ప్రజలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు ఆసరా పింఛన్, తెల్లరేషన్ కార్డుకు అర్హులని వారికి వెంటనే తెల్లరేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంస్థ నుంచి వారికి రావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారు బీ.వీ రావు, జేఆర్ రెడ్డి, ఎస్వీ రెడ్డి, భాస్కర్, మన్నెం, గోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, ఎల్లయ్య, ఖాన్ తదితర సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ఉపాధ్యక్షులు కేఆర్‌సీ రెడ్డి, రాఘవరెడ్డి, ఆర్ఎస్ఎన్ గౌడ్, ఉపేందర్, జీజీ రెడ్డి, ఎంఎస్ గౌడ్, శ్రీనివాసులు, రాములు, స్వామిగౌడ్ ఉన్నారు.

సబ్ సెంటర్లను సందర్శించిన రాష్ట్ర కమిటీ

ఇన్‌చార్జి డీఎంహెచ్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

గద్వాలటౌన్, మే 15: అనిమీయా ముక్త్ భారత్ అమలు విధానాన్ని పరిశీలించేందుకు జిల్లాకు వచ్చిన ఆరోగ్యశాఖ రాష్ట్ర కమిటీ సభ్యులు సౌజన్య, సిమ్రాన్, రవినాయుడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని సబ్‌సెంటర్లను సందర్శించి పథకం అమలు విధానాన్ని బుధవారం పరిశీలించారు. అందులో భాగంగా జమ్మిచేడు, ధరూర్ ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో రక్తహీనత రాకుండా పోలిక్ యాసిడ్ ఎలా వాడుతున్నారు, ఎంతవరకు అందుబాటులో ఉంచారు, ఎలా పంపిణీ చేస్తున్నారు.. అన్న దానిపై అక్కడి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐఎఫ్ఏ మాత్రలు, సిరప్‌లు, ఆల్బెండజోల్ మాత్రలు ఎలా పంపిణీ చేస్తున్నారు, వాటిపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారన్న దానిపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయానికి చేరుకొని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళతో మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయుస్మాన్ భారత్‌లో అమలయ్యే పథకాలను పకడ్బందీగా అమలయ్యే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవంతి, మెడికల్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గట్టు ఇన్‌చార్జి ఎంఈవోగా నర్సింహులు

ఇన్‌చార్జి ఎంఈవో నర్సింహులుతో ఎంపీడీవో, పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు

గట్టు, మే 15 : గట్టు ఇన్‌చార్జి ఎంఈవోగా నర్సింహులు నియమితులయ్యారు. ఈయన వడ్డేపల్లి మండలానికి రెగ్యులర్ ఎంఈవోగా పనిచేస్తున్నారు. అయిజ, రాజోళి మండలాలకు ఇన్‌చార్జి ఎంఈవోగా ఉన్న నర్సింహులుకు తాజాగా గట్టు మండల బాధ్యతలు కూడా అప్పచెప్పారు. గట్టు ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహులును పీఆర్‌టీయూ గట్టు మండల శాఖ బుధవారం సన్మానించింది. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఓబులేశ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రంగన్న, కార్యదర్శి వెంకటేశ్, నాయకులు రాంబాబు, కులదీప్ నయ్యర్, శరణప్ప, వీరేశ్, విక్రంసింహచారి, ప్రియదర్శిని పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కిక్కిరిసిన బస్టాండ్

● తగ్గని ప్రయాణికుల రద్దీ
● పోలింగ్‌కు వచ్చి తిరిగి వెళ్తున్న ఓటర్లు

పెబ్బేరు బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

పెబ్బేరు, మే 15 : సార్వత్రిక ఎన్నికలకు గానూ స్వగ్రామాలకు వచ్చి తిరిగి పట్టణాలకు వెళ్తున్న ప్రయాణికులతో బస్టాండ్లు కిక్కిరిసిపోయాయి. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిమిత్తం ఓటేసేందుకు వచ్చిన వారు మరుసటి రోజు నుంచి తిరిగి ప్రయాణమయ్యారు. ఎన్నికలు జరిగి బుధవారానికి రెండో రోజు అవుతున్నప్పటికీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏ మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి వెళ్లాలంటే గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. 44వ నెంబరు జాతీయరహదారిపై ఉన్న పెబ్బేరు నుంచి వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణిస్తుంటారు. రెండు రోజులుగా విపరీతమైన ప్రయాణికుల రద్దీ కనపడుతోంది. హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల్లో మాత్రం నిలబడటానికి కూడా స్థలం దొరకడం లేదని వారు వాపోతున్నారు. మహిళలు సైతం నాలుగు గంటల పాటు నిలబడే ప్రయాణం చేసి గమ్యం చేరుకోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరముందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

పెద్దమందడిలో పర్యటించిన సెంట్రల్ వాటర్ కమిషనర్

పెద్దమందడిలోని చెక్‌డ్యాంలను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దమందడి, మే 15 : నేషనల్ వాటర్ అవార్డుకు పెద్దమందడి గ్రామ పంచాయతీ దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తును స్వీకరించిన నేషనల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు బుధవారం గ్రామ పంచాయతీని సందర్శించారు. గ్రామాన్ని సెంట్రల్ వాటర్ కమిషనర్, సబ్ డివిజనల్ ఇంజినీర్ బీఎస్ఎస్ సంతోష్‌కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి.యాదయ్య సందర్శించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆహ్వానం మేరకు వారు గ్రామంలో పర్యటించారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రౌండ్ వాటర్ పెంచడానికి చేసిన పనులను పరిశీలించారు. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు తదితర వాటిని వారు పరిశీలించారు. అదే విధంగా గ్రామంలోని అయిల్ పాం తోటలు, ఉపాధి హామీ పనులు, ప్రధాన రోడ్లపై నాటిన మొక్కలను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ ఆవరణంలో వారికి పుష్పగుచ్ఛం అందజేసి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా జీపీ కార్యాలయంలో గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలను ప్రదర్శించగా వాటిని అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

పాన్‌గల్, మే 15 : మండలకేంద్రంతోపాటు కేతేపల్లి గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కమ్యూనిటీ కోఆర్డినేటర్లు వంగలి నాగరాజు, స్వామి బుధవారం సందర్శించి తేమశాతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ధాన్యంలో సరైన తేమ ఉన్నప్పుడే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకు రూ.2,203 చెల్లిస్తుందన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించి, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తకోట, మే 15 : మండలంలోని అమడబాకుల ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో విద్యనభ్యసించేందుకు 2024–25 విద్యాసంవత్సరానికి గానూ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, సీఎంఈసీ కోర్సులకు ఆంగ్ల మాధ్యమంలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి కోర్సులో 40 సీట్లు మొత్తం 160 సీట్లు ఉంటాయని తెలిపారు. మే 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూ.టీఎస్ మోడల్ స్కూల్.కామ్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు ఎలాంటి రుసుము లేదని హాస్టల్ వసతికి ఎంపికైన విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ ఉంటుందన్నారు. డేస్ స్కాలర్స్‌కు కొత్తకోట ఆర్టీసీ బస్సు ఉంటుందని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గోపాల్‌పేట, మే 15 : గోపాల్‌పేట మండలంలోని పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆచారి (50) ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అదేవిధంగా రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన పెద్ద బాలయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అందించిన ఆర్థికసాయాన్ని రూ.5వేల చొప్పున ఇద్దరికి అందజేశారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు మంద సత్యశీలారెడ్డి, వెంకటస్వామి, భాస్కర్‌రెడ్డి, రాములు, శ్రీనివాసులు, సాయిరెడ్డి, బాలమ్మ, వెంకటమ్మ, చిట్టమ్మ ఉన్నారు.

ప్రజలు చట్టాన్ని గౌరవించాలి

ధరూరు, మే 15 : ప్రజలు నైతిక విలువలు కలిగి ఉండి చట్టాన్ని గౌరవించాలని ఎస్సై విజయ్‌కుమార్ సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని భీంపురం గ్రామంలో బుధవారం పోలీస్ సహాయక చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. బాల్య వివాహాలు, మహిళలపై హింస వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూచికబోర్డు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

గద్వాలటౌన్, మే 15 : జిల్లా కేంద్రం నుంచి జూరాల, రేకులపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. సబ్‌స్టేషన్ ముందు కూడలి ఉంది. ఈ కూడలి నుంచి ఓ వైపు జూరాలకు, మరో వైపు రేకులపల్లి గ్రామానికి వెళ్లాల్సి ఉంది. అలాగే జిల్లా కేంద్రానికి రెండు మార్గాలు ఉన్నాయి. కాగా జిల్లా కేంద్రం నుంచే వచ్చే వాహనాలు, జూరాల నుంచి రేకులపల్లి నుంచి వచ్చే వాహనదారులకు కనబడవు. అలాగే రేకులపల్లి, జూరాల నుంచే వచ్చే వాహనాలు జిల్లా కేంద్రం నుంచి అటు వైపు వెళ్లే వాహనదారులకు ఏమాత్రం కనబడవు. రాత్రి సమయాల్లో వాహనదారులు మరింత ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా కనీసం కూడలి వద్ద మలుపులు ఉన్నట్లు సూచిక బోర్డులు , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం అధికారులు విస్మరించారు. దీంతో పలుమార్లు ఈ కూడలిలో ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న కూడలి

దొంగలున్నారు జాగ్రత్త

● పోలీస్ శాఖ ఇంటింటి ప్రచారం

వనపర్తి టౌన్, మే 15 : వేసవిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి పోలీసులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి

వనపర్తి పట్టణంలో దొంగతనాలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఆటో ద్వారా ప్రతి కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకొని ఇంటి బయట, దాబాపైన నిద్రిస్తున్నప్పుడు దొంగతనాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రజలు స్వీయ నియంత్రణను తప్పక పాటించాలని మహిళలు ప్రధానంగా వారికున్న అభరణాలు బ్యాంక్ లాకర్‌లో దాచి ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా దాతలు సహకరించాలని మైకుల ద్వారా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. వనపర్తి పట్టణం, మండలంలో ఈ ప్రచార రథాన్ని తిప్పుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

వడ్డేపల్లి, మే 15: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ రామాపురం గ్రామానికి తాగునీటి సరఫరా చేసే వల్లూరు వెళ్లేదారిలో ఉండే వాటర్ ట్యాంకు కింద పైపులైను లీకేకావడంతో గ్రామంలో నీటి సరఫరా నిలిచి పోయింది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో తిరుపతన్న బుధవారం మరమ్మతులు చేయించి నీటి సరఫరా జరిగేలా పనులు పూర్తి చేయించాడు. పనులను డీఈ, ఏఈలు కూడా వచ్చి పనులను పర్యవేక్షించారు.

తాగునీటి బోర్‌మోటార్లు ఏర్పాటు

పాన్‌గల్, మే15: వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో బుధవారం మండలకేంద్రంలో తాగునీటికోసం నూతనంగా బోర్ మోటార్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీటీసీ హైమావతి, కాంగ్రెస్ మండల నాయకులు రాముయాదవ్, బ్రహ్మం తెలిపారు. మండలకేంద్రంలోని మోహినివాడలో 5హెచ్‌పీ బోర్‌మోటార్, తెలుగువాడలో 5హెచ్‌పీ, పోలీస్‌స్టేషన్ సమీపంలో 7హెచ్‌పీ బోర్ మోటార్లను బిగించామని, దీంతో తాగునీటి సమస్య తీరిందని వారు తెలిపారు. ఇందుకు గానూ కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిచ్చన్న, పరశురాముడు, నిరంజన్, బాల్‌రాజు, రాము పాల్గొన్నారు.

బోర్‌మోటార్లు బిగిస్తున్న దృశ్యం

కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల రూరల్, మే15 : వేసవి సెలవులలో ఉచిత కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్య సాయి డిగ్రీ కళాశాలలో ఉచిత తైక్వాండో కరాటే శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం, ఆత్మరక్షణకు కరాటే శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీనివాసులు, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులను సద్వినియోగం చేసుకోవాలి

పాన్‌గల్, మే15: గ్రామాల్లో కూలీలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఈజీఎస్ ఏపీడీ ఎండీ.సయ్యద్ సుల్తాన్ అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో జరుగుతున్న ఉపాధిపనులను బుధవారం ఆమె తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, కూలీల మస్టర్లు పరిశీలించారు. ఎండాకాలం దృష్ట్యా కూలీలు ఉదయం 7గంటల వరకు ఆయా గ్రామాల పని ప్రదేశాలకు చేరుకొని మధ్యాహ్నం 12గంటల వరకు పని చేయాలన్నారు. ప్రతి కూలీ రోజూవారీగా రూ.300 వరకు సంపాదించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, టెంట్లు, వైద్య వసతి తదితర సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్మద, టెక్నికల్ అసిస్టెంట్ సునీత, సోమ్లా పాల్గొన్నారు.

జోరుగా ఉపాధి హామీ పనులు

అయిజ, మే 15: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. రెండు రోజులుగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోగా, బుధవారం మండలంలోని ఉప్పల, సింధనూర్, పులికల్, మేడికొండ తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులు షురూ అయ్యాయి. ఆర్డీఎస్ డిస్ట్రిబ్యూటరీతోపాటు చెరువుల కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టారు. వేసవి నేపథ్యంలో ప్రతి గ్రామంలో జాబ్ కార్డులు కలిగిన ప్రతి కూలీకి పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. కూలీలకు తగిన వేతనం కల్పించేలా చూస్తామన్నారు. కూలీలు టీపీలు సూచించిన పనులు కొలతల ప్రకారం చేయాలని కోరారు.

కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ సయ్యద్ సుల్తాన్

శిశువు మృతిపై జేడీ విచారణ

బాలింత సుజాతతో మాట్లాడుతున్న జేడీ పద్మజ

గట్టు, మే 15 : మండలంలోని బోయలగూడెం గ్రామాన్ని మెడికల్ అండ్ హెల్త్ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మజ బుధవారం సందర్శించారు. బోయలగూడెంకు చెందిన తెలుగు సుజాత కాన్పు కోసం గద్వాలలోని జిల్లా దవాఖానలో ఈనెల 6వ తేదీన చేరింది. అయితే కాన్పులో శిశువు మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతిచెందిందని కుటుంబసభ్యులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దవాఖానను ఎమ్మెల్యే సందర్శించి వైద్యుల తీరును తప్పుబట్టారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా విచారణలో భాగంగా శిశువు మృతిపై కారణాలను తెలుసుకునేందుకు జేడీ సుజాత బాధితుల ఇంటికి వెళ్లారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. అలాగే వైద్యసిబ్బంది నుంచి కూడా సమాచారం సేకరించారు. జేడీ వెంట డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ అపర్ణ, జిల్లా ప్రోగ్రాం అధికారిణి ప్రవంతి, సీహెచ్‌వో ప్రవంతి, హెల్త్ అసిస్టెంట్ వెంకటాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ఎర్రవల్లి చౌరస్తా, మే 15: రసాయనిక ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడీఏ సక్రియానాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని బీకేఎస్ ట్రేడర్స్, కోరమాండల్, బాబా ట్రేడర్స్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రసాయనిక డీలర్లు లైసెన్సులు, ఓ ఫార్మ్‌లు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని అదే విధంగా ఎరువుల నిల్వలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. దుకాణాదారులు ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎరువులను రైతులకు ఈపాస్ యంత్రం ద్వారానే ఆధార్‌కార్డు తీసుకొని ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. అలాగే కంపెనీ నుంచి కేటాయించిన ఇన్వైస్లను ఈపాస్‌లో పొందుపరిచిన తరువాతనే ఎరువులు రైతులకు విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు కచ్చితంగా రసీదును ఇవ్వాలి, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రసాయనిక షాప్ డీలర్లు పాల్గొన్నారు.

దోస్త్ అడ్మిషన్ల సహాయ కేంద్రం ఏర్పాటు

వనపర్తి టౌన్, మే 15 : డిగ్రీ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ సేవలు అందించేందుకు దోస్త్ సహాయ కేంద్రాన్ని ఏర్పాట్లు చేసినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పురుషుల కళాశాలలో సహాయ కేంద్రాన్ని ఏర్పాట్లు చేశామని, డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంకేతిక, ఇతర సమస్యలు తలెత్తినట్లయితే 9100660940, 9491167549, 9490000670 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. మొదటి విడుత వెబ్ ఆప్షన్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, జూన్ 6 వరకు సీట్ల కేటాయింపు పూర్తవుతుందని తెలిపారు. రెండో విడుత జూన్ 6 నుంచి, మూడో విడుత 19వ తేదీ నుంచి ఉంటుందని, జూలై 8 నుంచి ఫస్టియర్ తరగతులు ప్రారంభమవుతాయని సూచించారు.

బావిలోపడి వ్యక్తి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, మే 15: ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు గార్ల పాడుకు చెందిన కుర్వ సుబ్బయ్య సోమవారం ఓటుహక్కును వినియోగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో దాహంవేయడంతో శ్రీనివాస్‌రెడ్డి బావి దగ్గరకు నీళ్లు తాగడానికి వెళ్లాడు. నీళ్లు తాగుతుండగా సుబ్బయ్య ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. సుబ్బయ్యకు ఈతరాకపోవడంతో ఘటనాస్థలంలోనే మృతిచెందాడు. భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు బుధవారం కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బైకులు ఢీ: ఇద్దరికి గాయాలు

అయిజ, మే 15: పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల సమీపంలో బుధవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి స్వల్ప గాయాలైన ఘటన చోటు చేసుకున్నది. అయిజ ఎస్సీ కాలనీకి చెందిన భీమన్న, తూంకుంటకు చెందిన ఆంజనేయులుగౌడ్ వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా.. ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆంజనేయులుగౌడ్‌కు తీవ్ర గాయాలుకాగా కర్నూల్ దవాఖానకు తరలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి..

ఎర్రవల్లి చౌరస్తా, మే 15: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన బుధవారం ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కొండేరుకు చెందిన వెంకటేశ్ తన కారులో గద్వాల నుంచి కొండేరు వెళ్తుండగా ఎర్రవల్లి శివారు స్కంధవెంచర్ వద్ద డివైడర్‌కు ప్రమాదవ శాత్తు ఢీ కొనడంతో వెంకటేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. అనంతరం సాయంత్రం 4గంటల ప్రాంతంలో కొండేరుకు చెందిన యువకులు ప్రభు, తేజ బైక్‌పైలో గద్వాల నుంచి ఎర్రవ